నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 03 ఆగస్టు 2024 | పేజీలు 8

## వైఎస్ జగన్‌ను కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తాడేపల్లిలోని వైఎస్ జగన్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా వైసీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో జిల్లాకు సంబంధించిన పలు రాజకీ య అంశాలపై చర్చించారు. ప్రజలకు మంచి చేసే క్రమంలో మాత్రం రాజీ పడకుండా ప్రజల పక్షాన నిలబడాలని, జిల్లాలోని కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగాలని, జిల్లాలోని ప్రతి వైసీపీ కార్యకర్తకు అండగా ఉండాలని ఈ సందర్భంగా మాజీ సీఎం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి సూచించినట్లు సమాచారం.

### అమ్మవారి ప్రతిష్టను పెంపొందించేందుకు

## ‘తగ్గుతున్నాం’

- 18న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన జనరల్ బాడీ
- ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నేత, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం గౌరవాధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్

8లో




### రూ.50 లక్షల నిధులతో.. సీసీ రోడ్లు,

## కల్వర్టు పనులకు శంకుస్థాపన

02లో



# కృష్ణాపురంలో.. కబ్జా!



జిల్లా సరిహద్దు మండలమైన మర్రిపాడు మండలంలోని కృష్ణాపురం గ్రామంలో భూ కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. రాజకీయ అండ దండలతో అటు స్మశానంలోనూ ఇటు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కట్టడాలను ప్రారంభించినప్పటికీ రెవెన్యూ మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారు. ఫలితంగా పేద నిరుపేద మధ్యతరితులకు మొండి చేయి తలుతుంది. ఇదేమిటండి ప్రశ్నిస్తున్న పేదలకు అధికారులు ససేమిరా సమాధానం చెప్పే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో వారి ఆవేదం ఎవరు చెప్పుకోవాలో అర్థం కాక తనమునకులవుతున్నారు. వివరాల్లోకెళ్తే..

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :**

మర్రిపాడు మండలంలోని బూదవాడ రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి కృష్ణాపురం గ్రామంలో 207/1 సర్వే నెంబర్లు 1980 సంవత్సరం నుంచి 2.49 ఎకరాలు స్మశాన వాటిక ఉంది. దీంతోపాటుగా 207/3 సర్వే నెంబర్లు ప్రభుత్వ ఖాళీ జాగా ఉంది. ఈ రెండు నెంబర్లలో మంద బైలు భూమిగా పరిగణించబడి రికార్డుల్లో నమోదయి ఉంది. అయినప్పటికీ కొంత మంది రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నప్పటికీ వాటిని ఆక్రమించి నేడు యదేచ్ఛగా కట్టడాలను ప్రారంభించారు. స్థానికంగా ఉండే రెవెన్యూ అధికారులను లోపరుచుకొని రాజకీయ అండదండలతో ఈ కట్టడాలను ప్రారంభిస్తున్నప్పటికీ పేదలకు అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు ఎక్కువయ్యాయి. అయితే రాబోయే రోజుల్లో స్మశాన వాటికి సంబంధించి ఎక్కడ తాము స్మశానాన్ని ఎక్కడ ఏర్పరుచుకోవాలని ముస్లిం సోదరులు ఆవేదన

-మిగతా 2లో

- స్మశాన స్థలంతో పాటు అసైన్డ్ భూములతో సహా
- మామూళ్ల మత్తులో రెవెన్యూ అధికారులు
- కట్టడాలు జరుగుతున్నా చూసీ చూడనట్లు..
- రాజకీయ అండదండలే కారణమా !
- అధికారులు పట్టించుకోవాలని వినతి

### జిల్లాలో పనిచేసేది అధికార యంత్రాంగమా ?

## టీడీపీ కూటమి యంత్రాంగమా ?

- ఇచ్చిన అబద్ధపు హామీలను చూసి భయమేస్తుందన్న చంద్రబాబు చేతగాని పాలనకు నిదర్శనం
- సర్వేపల్లిలో యద్దేచ్చగా అక్రమ ఇసుక, గ్రావెల్, మైనింగ్ దందా !
- ప్రశ్నిస్తే హత్యాయత్నం, అక్రమ కేసులు బనాయింపు
- ఎమ్మెల్యే సోమిరెడ్డి అత్యంత అవినీతిపరుడు
- తనపై వచ్చిన ప్రతి ఆరోపణపై తాను సిద్ధం
- ఎమ్మెల్యే సోమిరెడ్డి.. ఆయన కుమారుడుపై వస్తున్న అవినీతి ఆరోపణపై విచారణకు ఆదేశించే దమ్ము సీఎం చంద్రబాబుకు ఉందా..?

**మీడియాతో మాజీ మంత్రి కాకాని వ్యాఖ్యలు**



**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ :**
సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆయన కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇరువురు ఎద్దేచ్ఛగా అక్రమ గ్రావిల్, ఇసుక, మైనింగ్ దందాలకు పాల్పడుతుంటే

-మిగతా 2లో

### మత్స్యకారుల సంక్షేమమే..

## టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

- జగన్ పాలన మత్స్యకారులకు శాపమైంది
- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ జగన్ పాలనలో నిర్వీర్యం
- 3 నెలల్లో జువ్వలదిన్నె హార్బర్ పెండింగ్ పనుల పూర్తిపై దృష్టి
- నెల్లూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి ముఖ్యమంత్రిని కోరతాం..
- మంత్రులు జనార్ధన్ రెడ్డి, ఆనం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** మత్స్యకారుల సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర రోడ్ల, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద నిలిచిపోయిన పనులు, పూర్తయిన పనులను పరిశీలించేందుకు మంత్రి శుక్రవారం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్దకు వెళ్లారు. మంత్రులకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 2014-19 ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం చంద్రబాబు అనేక కార్యక్రమాలు, ప్రాజెక్టులు తెచ్చారు. వాటిలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్

-మిగతా 3లో

# షోకాజ్ నోటీసులు జారీ చేయడం సరికాదు.. ఏపీ శ్వాస



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లను సచివాలయ సిబ్బంది వేగవంతంగా అందిస్తున్న ప్పటికీ కొందరికి షోకాజ్ నోటీసులను ఇవ్వడం సరికాదని ఏపీ శ్వాస నేతలు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసాలో భాగంగా ఫించన్ డిస్ట్రిబ్యూషన్‌కి సంబంధించి ఏపీ శ్వాస (అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీల అసోసియేషన్) ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు నగరం లో మీడియా సమావేశం నిర్వహించారు. మొదటి రోజే 97శాతం పింఛన్లు ఇచ్చినప్పటికీ కొంత మంది అధికారుల అత్యుత్సాహం వలన అనంత పురంలో 72 మందికి షోకాజులు, అదేవిధంగా నిడదవోలు పంచాయతీ లో మహిమ అనే మహిళ ను సస్పెన్షన్ చేయడం తగదన్నారు. రెండు రోజుల్లో 100 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేసి సీఎం మన్ననలు పొందుతున్న సచివాలయ ఉద్యోగులపై ఈ హేయమైన చర్యలు బాధాకరమన్నారు. దీనిని ఏపీ శ్వాస పూర్తిగా ఖండిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాండు రంగా, బాలరాజు, శివ, కిరణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# కృష్ణాపురంలో భూ కబ్జా !

*(మొదటి పేజీ తరువాయి)*

వ్యక్తం పరుస్తున్నారు. అందువలన వెంటనే తగు ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

**చర్యలు తప్పకుండా తీసుకుంటాం : ఇన్‌ఛార్జ్ తహసిల్దార్ షహీనా బేగం**

ఈ సమస్య తమ దృష్టికి వచ్చిందని తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని ఇన్చార్జ్ తాసిల్దార్ షాహినా బేగం అన్నారు. రికార్డులు కూడా పరిశీలించామని ఆ భూములకు సంబంధించి కోర్టులో తగు స్టేలు ఉన్నాయన్నారు. ఆ స్టేలు పరిగణలోకి వచ్చేటప్పుడు నుంచే భూములు లేక దిగాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ పలువురు దిగడం సమంజసం కాదన్నారు. వెంటనే చర్యలు తీసుకొని వారిపై విచారిస్తామన్నారు.

# రూ.50 లక్షల నిధులతో సీసీ రోడ్లు, కల్వర్టు పనులకు శంకుస్థాపన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం కల్లూ రుపల్లి హౌసింగ్ బోర్డులో సుమారు 50 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, కల్వర్టు పనులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శంకస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి అంతం కాదని, ఆరంభం అన్నారు. నెల్లూరు జిల్లాలో పుట్టి దేశ విదేశాల్లో ఉన్న ఆర్థికంగా స్థిరపడిన ఎన్‌ఆర్‌ఐలు మీ ప్రాంతాల జన్మభూమి ఋణం తీర్చుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో శంకుస్థాపన చేసిన పనుల ప్రారంభోత్సవానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆహ్వానిస్తామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24 డివిజన్, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులో సుమారు రూ.50 లక్షల నిధులతో సీసీ రోడ్లు, కల్వర్టు పనులకు స్థానిక కార్పొరేటర్ ఆరవ శాంతి, తెలుగుదేశం పార్టీ 24వ డివిజన్ ఇంచార్జ్ ఆరవ శ్రీనివాసులుతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. హైదరాబాద్ కూకటిపల్లి హౌసింగ్ బోర్డు తరువాత అతి పెద్ద కాలనీ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ అన్నారు. ఈ కాలనీలో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తామన్నారు. నెల్లూరు జిల్లాలో పుట్టి దేశ విదేశాల్లో ఉన్న ఆర్థికంగా స్థిరపడిన ఎన్‌ఆర్‌ఐలు మీ ప్రాంతాల జన్మభూమి ఋణం తీర్చుకోండన్నారు. ఈ డివిజన్‌ను ఎన్నికల ముందు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దత్తత తీసుకున్నారన్నారు. వారి ద్వారా ఈ డివిజన్‌కు మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కనపర్తి గంగాధర్, కుళ్లూరు రాఘవేంద్ర రావు, హృదయ్ కుమార్, వేల్పుల అజయ్, సలీం, ఆవుల వెంకటేశ్వర్లు, చెవిరెడ్డి అశోక్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజా, ఉయ్యాల జగన్,ఉడతా మల్లికార్జున, పులి హరికృష్ణ యాదవ్, భీమతాటి సుధాకర్, కలికి శేషా రెడ్డి, కాపా భాస్కర్ నాయుడు, శేషు, రాము, సుబ్రహ్మణ్యం, భాస్కర్, ప్రకాష్, సాయి ప్రసాద్, మస్తానయ్య, శ్రీకొలను సుధీర్ రెడ్డి, సురేష్ రెడ్డి, విజయ్ సేనా రెడ్డి, వెంకట శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పనిచేసేది అధికార యంత్రాంగమా ? టీడీపీ కూటమి యంత్రాంగమా ?

**(మొదటి పేజీ తరువాయి)**

అటువంటి అన్యాయ అక్రమాలను ప్రశ్నించిన లోకల్ నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తూ, హత్యాయత్నానికి ప్రయత్నిస్తున్న కాకుండా, దొంగ కేసులు పెట్టేందుకు సిద్ధమవుతున్న తెలుగుదేశం పార్టీ నాయకుల తీరును ప్రశ్నించాల్సిన జిల్లా అధికార యంత్రాంగం వారి అడుగులకు మడుగుల వంతు పాడడం ఏమిటని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మాటలను చూస్తుంటే కోటలు దాటుతున్నాయని అయితే టిడిపి నాయకులు చేసిన అక్రమ దందాలు మాత్రం నియంత్రించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘోరంగా విఫలమయ్యారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. 40 సంవత్సరాల అనుభవం 40 రోజుల్లోనే మట్టి కొట్టుకుపోయిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చూస్తే భయమేస్తుందని వ్యాఖ్యానించడం పరిపాలన చేయడం చేతగాని చేతులు ఎత్తేసినట్లు అవుతుందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో నేడు టిడిపి కూటమి ప్రభుత్వం పోవైపు బహిరంగంగా వినియోగదారుడుపై అధిక భారం మోపుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి గణనీయంగా గండి కొడుతూ.. గత తమ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలతో ప్రజలకు మరోసారి అబద్ధాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎల్లో మీడియా, ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల ద్వారా ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అబద్ధాల ప్రచారం పరిస్థితి చివరికి రాష్ట్ర గవర్నర్ చేత కూడా పచ్చి అబద్ధాలను చెప్పించే దుర్మార్గపు దుస్థితి నేడు కూటమి ప్రభుత్వం చేసిందని శుక్రవారం నెల్లూరు నగరంలోని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్లోని 175 నియోజ కవర్గాల్లో కూటమికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవినీతిలో ర్యాంక్‌లు ప్రకటిస్తే ఇటువంటి పోటీ లేకుండా నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఉంటున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నెం.1 స్థానంలో ఉంటారని అందులో ఎటువంటి డౌట్స్ కు అవకాశం లేదని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చెప్పారు. ఎన్నికలకు ముందు అప్పుడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సందర్భాల్లో చంద్రబాబు నాయుడు ఇస్తున్న మోసపూరితమైన హామీలు అమలు చేయడం సాధ్యం కాదని ప్రజలకు చెప్పినప్పటికీ చంద్రబాబు నాయుడు చెప్పిన తియ్యని అబద్ధాలకు ఆశపడి కూటమిని గెలిపించడం జరిగిందని, తీరా ఎన్నికలు అయిన తర్వాత ఇక షారా మామూలే సూపర్ సిక్స్ హామీలు ఇచ్చాము చూస్తే భయమేస్తుంది అంటూ అబద్దాల నాయుడు ప్రజలకు అసెంబ్లీ సాక్షిగానే ప్రకటించడంపై ఆంధ్ర ప్రజానీకం తప్పు చేసామని తలలు పట్టుకుంటున్న వైనం నేడు రాష్ట్రంలో కనిపిస్తుందని మాజీ మంత్రి కాకాని వ్యాఖ్యానించారు. ఇసుక ఫ్రీ అని చెప్పి సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి అంతా వందలాది టిప్పర్లు ద్వారా తెలుగుదేశం పార్టీ నాయకులు దర్జాగా ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నప్పటికీ కళ్ళ ముందు కనిపిస్తున్న ఇసుక దోపిడీని అడ్డుకోవాల్సిన పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వంటి దారుణ పరిస్థితిలు కూటమి ప్రభుత్వంలో ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. అనునిత్యం తన పైన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చేస్తున్న ఆరోపణలపై తాను ఏ విచారణకైనా సిద్దమని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇసుక, గ్రావెల్, అక్రమ మైనింగ్ తదితర విభాగాల్లో ఎమ్మెల్యే సోమిరెడ్డి భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారని ఆయనపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిష్పక్షపాతంగా విచారణ చేస్తారా..? అని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. నేడు రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఇసుక పాలసీ కేవలం తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు అడ్డంగా దోచుకునే విధం గా ఉందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండలం విరువూరు వద్ద జరుగుతున్న



తెలియజేసిన పార్టీ నాయకుల అక్రమ ఇసుకు రవాణా దందాను అడ్డుకున్న ఆ గ్రామస్తులపై హత్యాయత్నం చేయడమే కాకుండా వారిపైనే బెదిరింపు కేసులు పెట్టేవిధంగా తెలుగుదేశంపార్టీ నాయకులతో కలిసి పోలీసులు ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మాజీ మంత్రి కాగన్ గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో అధికార యంత్రాంగం ఉందా..? అధికారులు రాజ్యాంగబద్ధంగా ప్రజలకు ప్రజాసేవ చేస్తున్నారా..? వారి విధులు ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి నిర్వహిస్తున్న అనే అనుమానం కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఇసుక అక్రమంగా తరలించడంపై స్థానిక నాయకులు అడ్డుకొని ప్రశ్నిస్తే వారిపైనే తిరిగి కేసులు పెట్టే సంస్కృతి ఇంతవరకు ఎక్కడా చూడలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడి 50 రోజుల్లోనే చూస్తున్న చూస్తున్నామని ఆయన చెప్పారు. జిల్లాలో జరుగుతున్న అన్యాయం అక్రమాలకు సంబంధించిన ఆధారాలతో సహా జిల్లా ఉన్నతాధికారులకు చూపించినా కూడా అధికారుల్లో ఎటువంటి చలనం లేకపోవడం, జిల్లాలో అధికారాంతరంగం పనిచేస్తుందా..? లేదా అనే అనుమానం కలుగుతుందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో గ్రావెల్, ఇసుక మాఫియాతో పాటు బూడిదను దోచుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే కాకాని విమర్శించారు. ఏపీ జెన్కో పై పూర్తిస్థాయిలో ఎమ్మెల్యే సోమిరెడ్డి పాత్రపైన విచారణ చేయాల్సిన అవసరం ఉందని సీయం నారా చంద్రబాబు నాయుడును డిమాండ్ చేస్తున్నామని గతంలో కూడా అడగడం జరిగిందని మాజీ మంత్రి కాకాని తెలిపారు. 100 కోట్ల రూపాయలు విలువ చేసి ఇసుక రీచ్ ను దోచేందుకు తెలుగుదేశంపార్టీ నాయకులు స్కెచ్ వేశారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యంత అవినీతిపరుడైన ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్ రెడ్డి మీడియాకు తెలిపారు. జిల్లాకు నూతనంగా విచ్చేసిన కలెక్టర్ ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారా..? అనే అనుమానం కలుగుతుందని ప్రస్తుతం తెలుగుదేశంపార్టీ నాయకులు చేస్తున్న అక్రమ దోపిడిని వ్యతిరేకిస్తూ రానున్న రోజుల్లో ప్రజలు రోడ్లపైకి రావడం ఖాయమని, అటు పిమ్మట జరిగే శాంతి భద్రతల విఘాతానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇరువురు కారణం అవుతారని మాజీ మంత్రి కాకని గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు.

# ప్రకృతివ్యవసాయంపై శిక్షణాతరగతులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు ఆవరణలో శుక్రవారం జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం గురించి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం, జిల్లా వ్యవసాయాధికారులు ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డిఆర్‌సి మండల వ్యవసాయాధికారిణి ఇ.శైలజకుమారి మాట్లాడుతూ.. భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువుల వినియోగం, విత్తన శుద్ధిప్రాముఖ్యత, సమతుల ఎరువుల వాడకం, పచ్చిరొట్ట ఎరువుల వాడకం, కాలిబాటలు, వేపనూనెవాడం, జీవన ఎరువులైన పిఎస్‌బి, అజోస్పైరిల్లమ్ గురించి అవగాహన కల్పించారు. విత్తన శుద్ధి తప్పకుండా చేయించాలన్నారు. డిఆర్‌సి సహాయ వ్యవసాయ సంచాలకులు సి.మారుతిదేవి ప్రకృతి వ్యవసాయంలో భాగంగా భూసార పరిరక్షణ పెంచుకోవడంతోపాటు 365 రోజులు పొలంలో పంట ఉండే విధంగా సాగుచేయాలన్నారు.




కార్యక్రమంలో ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, పలువురు వ్యవపసాయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనాధ మహిళకు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు విశ్వనాథరావుపేటలో చెత్తకుప్పల మధ్య ఆకలితో అలమటిస్తూ నడవటానికి రెండుకాళ్లు సహకరించని పరిస్థితిలో ఉన్న 30ఏళ్ల అనాథ మహిళ గురించి తెలుసుకున్న ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు వెంటనే వెల్లి ఆమెను పలుకరించగా అర్థంకాని భాష నడవలేని పరిస్థితిలో ఉన్న మహిళను ఆదరణ కేంద్రం తీసుకెళ్లి మహిళకు తను స్వయంగా వెంట్రుకలు కత్తిరించి మంచి బట్టలు భోజనం పెట్టి ఆదరించారు ఈ సందర్భంగా డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ ఎన్నోరోజులు ఆకలి కి అలమటిస్తూ చెత్తకుప్పలే తన నివాసం అన్నట్లుగా ఉన్న మహిళను చేరదీసి ఆదరించామని తన రెండు కాల్లు సహకరించక నడవలేక ఉన్నదని మంచి వైద్యం చేయించి మంచి మనిషిగా తయారు చేసి తనవారు ఎవరు అనే విషయాన్ని కనుక్కుంటామన్నారు. ఈ మహిళ గురించి సమాచారమిచ్చి ఒక మహిళ జీవితాన్ని కాపాడేందుకు అవకాశం కల్పించిన కాంద్ర సతీష్ నాయుడుకి, బోగోలు మండల రిపోర్టరు కావాటి శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు.




# నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమని, బిడ్డ ఎదుగుదలకు, వికాసానికి తోడ్పాటును అందిస్తుందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి అన్నారు. అనంతసాగరం మండలం రేవూరు సెక్టార్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. కార్యక్రమానికి విచ్చేసిన బాలింతలకు, తల్లులకు తల్లిపాల ప్రయోజనాలపై ఆమె అవగాహన కల్పించారు. బిడ్డల ఆరోగ్యం పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కాకూరు నాగమణి పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్య జయంతి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం చిల కలమరిలోని జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో శుక్రవారం జాతీ య జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని నిర్వహిం చారు. పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప దేశభక్తుడు, దేశ సౌభాగ్యతను, సమగ్రతను చాటి చెప్పేలా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన మహోన్నత వ్యక్తి పింగళి వెంకయ్య అని కొనియాడారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేష్, ఉపాధ్యాయులు చల్ల చంద్రశేఖర్ రెడ్డి, మహేష్, రమణ రాజు, మదీనా, కృష్ణారెడ్డి, మాధవి, శివకృష్ణ పాల్గొన్నారు.

## నేడు ఆత్మకూరులో

# ఉచిత మెగా దంత వైద్య శిబిరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని హెచ్‌పి పెట్రోల్ బంకు పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన అవినాష్ దంత వైద్య శాల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటల నుండి ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. హాస్పిటల్ ప్రాంగణంలో ఉచిత మెగా దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని అవినాష్ వైద్యశాల నిర్వాహకులు దంత వైద్య నిపుణులు డాక్టర్ చిచ్చు.అవినాష్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో దంత సమస్యలు ఉచితంగా చూసి అవసరమైన వాటికి ఉచితంగా మందులు ఇవ్వబడునని డాక్టర్ అవినాష్ తెలిపారు. ఈ ఉచిత మెగా దంత వైద్య శిబిరాన్ని ఆత్మకూరు పట్టణ, నియోజకవర్గ ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## సోమశిల జలాశయానికి పెరిగిన వరద తాకిడి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయానికి వరద తాకిడి క్రమంగా పెరుగుతోంది. గురువారం 2700 క్యూసెక్కుల నుండి శుక్రవారం సాయంత్రానికి 5900 క్యూసెక్కులకు పెరిగింది. ప్రాజెక్టులో నీటినిల్వ 9.4 టీఎంసీల నుండి 10 టీఎంసీలకు చేరుకుంది. జలాశయ్య లోతట్టున ఇన్‌ఫ్లో నేటికీ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమశిల ప్రాజెక్టుకు నీటి తాకిడి మరింతగా పెరగనుంది. సోమశిల జలాశయం నుండి పవర్‌ప్లాంట్ ద్వారా పెన్నాడెల్టాకు 200 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది.

## మంత్రి, ఎమ్మెల్యేలను కలిసిన ఈఈ



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణను వారి నివాసంలో, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని నియోజకవర్గ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

# మత్స్యకారుల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం



*(మొదటి పేజీ తరువాయి)*

ఒకటి.. కృష్ణపట్నం పోర్టు నిర్మాణం పూర్తయితే ఆ ప్రాంతంలో అనేక మంది మత్స్యకారులు ఉపాధి కోల్పోతారనే ముందుచూపుతో చంద్రబాబు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు శంకుస్థాపన చేశారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జువ్వలదిన్నె హార్బర్‌ను నిర్వీర్యం చేసిందన్నారు. ఈ హార్బర్‌ను వేరొక ప్రాంతానికి మారుస్తామని చెప్పి మత్స్యకా రులను మనోవేదనకు గురిచేశారు. ఐదేళ్ల పాటు పనులను ఎక్కడికక్కడ నిలిపేశార న్నారు. 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో నిలిచిపోయిన పనులను పూర్తి చేసి సంబంధిత వర్గాలకు వాటిని అందిం చాలని ముఖ్యమంత్రి సూచించారు. జువ్వల దిన్నె హార్బర్ వద్ద నిలిచిపోయిన ప్రతి పనిపై అధికారుల వద్ద పూర్తిస్థాయి వివరాలు సేక రించామన్నారు. వాటిని ముఖ్యమంత్రి చంద్ర బాబు దృష్టికి తీసుకెళతామని, రానున్న 3 నెలల్లో పెండింగ్ పనులన్నింటినీ ఏ విధంగా పూర్తి చేయాలో కసరత్తు చేస్తామన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను అతి తక్కువ సమయంలోనే మత్స్యకారులకు కానుకగా అందించేందుకు ముఖ్యమంత్రి సంసిద్ధంగా ఉన్నారన్నారు. దేవదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లా డుతూ.. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి పూర్తిగా దూరమైందన్నారు. గత ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టును కూడా జగన్ పూర్తిచేయడానికి ఇష్టపడలేదన్నారు. జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బర్ కొన్ని వేల మందికి జీవనాధారమని, దీన్ని కూడా జగన్ ప్రభు త్వం మంటగలపాలని ప్రయత్నం చేసిందన్నారు. నెల్లూరు జిల్లాలో గతంలో చంద్రబాబు దగదర్తి విమానాశ్రయానికి శ్రీకారం చుట్టా రని, దీన్ని కూడా జగన్మోహన్ రెడ్డి నిలిపే శారన్నారు. జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను నిలిపేయడం పై తప్ప, పూర్తి చేయడంపై ఏనాడూ దృష్టి సారించలేదని, నెల్లూరు జిల్లాలో రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దగదర్తి విమానాశ్రయం, కృష్ణపట్నం పోర్టు వంటి అనేక గొప్ప ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. ఈ జిల్లాకు 3 జాతీయ రహదారులు అనుసంధా నమై ఉన్నాయని, ఈ ప్రాజెక్టులు పూర్తయితే నెల్లూరు జిల్లాకు అనేక పెట్టుబడులు వస్తాయన్నారు. దీనివల్ల రాష్ట్రం సర్వతోముఖా భివృద్ధి చెందుతుందని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని, ఈ విషయాలన్నింటిపై ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు మా వంతు కృషి చేస్తామన్నారు.

### పెండింగ్ పనులపై అధికారులతో మంత్రులు సమీక్ష :

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పెండింగ్ పనులపై రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, దేవదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సంబం ధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక టీడీపీ నేతలు, తదితరులతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న పనులు, పూర్తయిన పనుల వివరాలన్నింటిపై కూలంకషంగా చర్చించారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన వివరాలన్నింటిపై రిపోర్టు తయారు చేసి ఇవ్వాలని మంత్రులు అధికారులను ఆదేశిం చారు. మత్స్యకారులకు మెరుగైన బోట్లు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, దీనికోసం ప్రభుత్వం నుండి ఏమేమి మత్స్యకారులకు చేయగలమో అవన్నీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను పూర్తిస్థాయిలో మత్స్యాకారులకు అందుబాటులోకి తెచ్చేందుకు అధికారుల సమన్వయంతో పనిచేయాలని మంత్రులు ఆదేశించారు. అనంతరం ఫిషింగ్ హార్బర్ వద్ద పూర్తయిన పనులు, పూర్తిచేయాల్సిన పనులను మంత్రులు, అధికారులు పరిశీ లించారు. అవసరమైన మార్పులు, చేర్పులపై అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఫిషింగ్ హార్బర్ కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.

### విమానాశ్రయం శంకుస్థాపన స్థలం పరిశీలన :

నెల్లూరు జిల్లా దగదర్తి వద్ద 2019 జనవరి 6న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అంతర్జాతీయ విమానాశ్రయం కోసం శంకుస్థాపన చేసిన స్థలాన్ని, శంకుస్థాపన సమయంలో వేసిన స్థూపాన్ని మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, అధికారులు పరిశీలించారు. విమానాశ్రయం పనులు నిలిచిపోవడానికి గల కారణాలు, పనులు ప్రారంభించడానికి అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. విమానాశ్రయా నికి సంబంధించిన స్థలాలు, వాటికి సంబంధించిన కొన్ని సమస్యలను జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు మంత్రులకు వివరించారు. ఆ సమస్యలన్నింటినీ పరిష్కరిం చుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కలెక్టర్ ను కోరారు. రానున్న ఐదేళ్లలో నెల్లూరు జిల్లాలో విమానాశ్రయాన్ని తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఆనం అన్నారు.

# వరి పంటలో సమగ్ర పోషక యాజమాన్యంపై శిక్షణ

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని అనుమసముద్రం గ్రామంలో ఆత్మ వారి సౌజన్యంతో రైతులకు వరి పంటలో సమగ్ర పోషక యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి యు.గీతా కుమారి కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరిలో అధిక, సుస్థిర దిగుబడులు సాధించాలంటే సమగ్ర పోషక యాజమాన్యం పాటించాలని తెలిపారు భూసార పరీక్ష చేయించి నేల సారాన్ని బట్టి సిఫార్సు చేసిన నత్రజని, భాస్వరం, పొటాష్, ఇతర సూక్ష్మ పోషకాలు వేసుకోవాలి. రసాయనిక ఎరువుల మోతాదు తగ్గించుకొని సేంద్రియ, పచ్చిరొట్ట, జీవన ఎరువులు పైరుకు సమతుల్యంగా అందించాలి. వరి మాగాణుల్లో అపరాలు, జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట పైర్లను పూత దశ వరకు పెంచి నేలలో కలియదున్నడం ద్వారా భూసారం పెరుగుతుంది. దీని వల్ల సుమారు 20 నుంచి 25 శాతం నత్రజని, భాస్వరం, పొటాష్ ఆదా చేయవచ్చు. సిఫారసు చేసిన ఎరువుల మోతాదు ప్రకారం ఒక ఎకరాకు 48 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 16 కిలోల పొటాష్ ఇచ్చే 85 కిలోల యూరియా, 52 కిలోల డీఏపీ, 27 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వాడాలి. నత్రజనిని మూడు సమ భాగాలుగా చేసి నాటుకు ముందు దమ్ములోనూ, దుబ్బుచేసే దశలోనూ, అంకురం దశలోనూ, బురద పదునులో మాత్రమే సమానంగా వెదజల్లి 36-48 గంటల తరువాత పలుచగా నీరు పెట్టాలి. మొత్తం భాస్వరం ఎరువును దమ్ములోనే వేయాలి. పొటాష్ ఎరువులను రేగడి నేలల్లో ఆఖరి



దమ్ములో పూర్తిగా ఒకేసారి వేయాలి. చలక (తేలిక) భూముల్లో ఆఖరి దమ్ములో సగం, అంకురం ఏర్పడే దశలో మిగితా సగాన్ని వేయాలి. కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా దుబ్బు చేసే సమయంలోగాని అంకురం ఏర్పడే దశలో కానీ వేయకూడదు. దమ్ములో వేయటమే మంచిది. ఆఖరి దమ్ములో ఎకరాకు 20 కిలోల జింకు సల్ఫేట్ వేయాలి. లేదా పేరుపై జింకు లోపం కనిపించగానే లీటరు నీటికి 2 గ్రా. జింకు సల్ఫేట్ కలిపి 5 రోజుల వ్యవధిలో 2 నుంచి 3 సార్లు పిచికారి చేయాలి. భాస్వరం ఎరువు, జింకు సల్ఫేట్ కలిపి వేయకూడదు. కనీసం మూడు రోజుల వ్యవధి ఉండాలి. జింకు సల్ఫేట్ ద్రావణంలో పురుగు లేదా తెగుళ్ల మందును కలపకూడదు. ఇఫ్కో జిల్లా అధికారి వి.లక్ష్మి నారాయణ రైతులకు నానో యూరియా, నానో డీఏపీ, సాహరిక ద్రవరూప ఎరువులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట వ్యవసాయ అధికారిని రజిని అనుమసముద్రం పెద్దభిపురం వ్యవసాయ శాఖ ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### నాకు ఇష్టమైన గ్రామం సౌత్ మోపూరు గ్రామం

# రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూరు గ్రామంలో పర్యటించి అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, బాగ్స్‌లను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పంపిణీ చేశారు. గత మూడు ఎన్నికల్లో ఈ గ్రామ ప్రజలు నన్ను పార్టీలకు అతీతంగా అక్కున చేర్చుకున్నారు. సౌత్ మోపూరు గ్రామంలో డిగ్రీ కళాశాల నిర్మాణానికి కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. సౌత్ మోపూరు గ్రామ ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రూరల్ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య, ఎంపీటీసీ రాపూరు చెంచమ్మ, సర్పంచ్ తిరివీదుల పోలయ్య, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, రాపూరు శేఖర్, పముజుల సురేష్, అన్నం సుధాకర్ గౌడ్, పముజుల గోపాలయ్య, తుళ్లూరు రామయ్య, చీమల సుధాకర్, తిప్పన కామాక్షయ్య, మన్నవరపు నరసయ్య, మన్నవరపు సుధాకర్, మన్నవరపు భాస్కర్, గుంజి రవి, రమేష్, బట్టా కార్తీక్, శ్రీనివాసులు, వెలసిరి మస్తాన్, శ్రావణ్, శివయ్య, సీనయ్య, పెంచలయ్య, మణి, రాపూరు రవి, ఆచం నారాయణ, వెంకటేశ్వర్లు, షేక్ రసూల్, మందల మస్తానయ్య, సుధాకర్, ప్రభాకర్, సురేంద్ర, గంగాధర్, పుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చిలో ఒంటరి మహిళకు రక్షణ కల్పిస్తాం : గునుకుల కిషోర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆ పసువుకి శిక్ష పడాలని జనసేన పార్టీ తరపున మేము ఇక్కడికి వచ్చామని జనసేన నాయకులు గునుకుల కిషోర్ బుచ్చి రాఘవరెడ్డి కాలనీలో అమానుషంగా నిర్బంధించి మహిళను వివస్త్రను చేసి విచక్షణారహితంగా కొట్టిన నగ్నంగా వీదిన వెంబడి పరిగెట్టిన దారుణమైన విషయాన్ని తెలుసుకొని జనసేన పార్టీ తరపున జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్ మహిళను ఇంటివద్ద కలసి విచారించి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒంటరి మహిళలకు రక్షణ లేదా వరుసగా ఇది రెండవసారి బుచ్చిలో ఇటువంటి దారుణం జరిగింది. సభ్య సమాజం తలదించుకునేటట్లు జరుగుతున్న ఈ చర్యలను ఖండించాల్సిందే. విచక్షణారహితంగా మహిళను ఇలా క్రూరంగా హింసించడం నేరం నిందితులు ఎవరైనా వారిని కఠినంగా శిక్షలు పడేటట్టు సెక్షన్ ను పెట్టాల్సింది పోయి రేప్ కేసు ఒక్కటే తప్పితే మిగిలినవన్నీ సింపుల్ సెక్షన్స్ పెట్టారు. అయినప్పటికీ రేపు కేస్ కూడా అరెస్టు చేయవలసి ఉంది. 27వ తేదీ నుంచి ఐదు రోజుల్లో గడుస్తున్నా ఇప్పటికి ఏ విధమైన చర్యలు తీసుకోలేదు వెంటనే నిందితుడుపై అటెంటు టు మర్డర్.. అటెంప్ట్ రేప్.. కిడ్నాప్ కేసుల సెక్షన్‌లో పెట్టి నాన్ బెయిలు కింద అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విషయం తెలియగానే మా జనసేన జాతీయ మీడియా ప్రతినిధి జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ దిగ్భ్రాంతికి గురయ్యారు. ఒక మహిళాఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గంలో ఇటువంటి క్రూరమైన మృగాల చర్యలు ఖండించాల్సిందే. స్వాతంత్రం దాటి 75 సంవత్సరాలు గడిచిపోతున్న స్వాతంత్రం పూర్వపు బ్రిటిష్ వారి చేష్టలు ఇంకా కొంతమందిలో అట్లాగే మిగిలి ఉన్నాయి. కారణాలు ఏవైనా కానీ ఒక నడి వయస్కురాలు అయినా ఒక ఒంటరి మహిళను విస్తరణ చేసి నిర్బంధించడం కొట్టడం దారుణం.. నగ్నంగా పారిపోయి ఇంటికి వచ్చానని సిగ్గుతో ఒక తల్లి చెప్తుంటే ఎంతో ఆవేదన గురయ్యామన్నారు. ఇంత క్రూరమైన విషయాన్ని సింపుల్గా సెక్షన్లు పెట్టించి దోచులను తప్పించడం కూడా నేరమే ఈ విషయాన్ని జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్‌కి హోం మంత్రికి అలాగే మా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి దోషులు ఎవరైనా కఠినంగా శిక్షలు అమలు అయ్యేటట్టు చూస్తామన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఆదాల



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** మాజీ పార్లమెంట్ సభ్యులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి శనివారం నుండి ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని శుక్రవారం ఆదాల క్యాంపు కార్యాలయం ఒ ప్రకటన విడుదల చేసింది. శనివారం సాయంత్రం 4.30 గంటల నుండి నెల్లూరు రామ్మూర్తి నగర్‌లోని ఆదాల ప్రభాకర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాజీ ఎంపీ ఆదాల అందుబాటులో ఉంటారు.

# నేడు 'ఆనం' సమావేశానికి తరలిరండి

### ▶ టీడీపీ మండల కన్వీనర్ అబ్బూరు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి శనివారం నిర్వహించే ఏఎస్ పేట మండల టిడిపి నాయకుల సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు కోరారు. శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు పెరుమాళ్ళపాడులోని 'ఆనం వారి గార్డెన్స్' నందు ఏఎస్ పేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో నిర్వహించే పార్టీ సమావేశంలో పాల్గొంటారు. కావున మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల టీడీపీ నాయకులు పాల్గొనాలని తెలిపారు.

# తల్లిపాలు శ్రేష్టం.. : వైద్యాధికారిణి మంజులమ్మ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** తల్లిపాలు బిడ్డలకు అత్యంత శ్రేష్ఠమని, ఎంతో ప్రయోజనకరమని ఏఎస్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ మంజులమ్మ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలో భాగంగా డాక్టర్ మంజులమ్మ ఆధ్వర్యంలో ఏఎస్‌పేట ఆరోగ్య సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది కలసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ మంజులమ్మ తల్లిపాల ప్రాధాన్యత గురించి గర్భిణీలు, బాలింతలు, మహిళలకు అవగాహన కల్పించారు. వారం రోజులపాటు తల్లి పాల ప్రాముఖ్యత తెలిపేలా అవగాహనా ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ సూపరవైజర్లు జి.కస్తూరి, పి.విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ సభ్యుడిగా ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** పార్లమెంట్ పరిధిలోని పబ్లిక్ అండర్ టేకింగ్‌ల కమిటీ (సిఓపియు) సభ్యుడిగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్ సభ స్పీకర్ ఫలితాలు వెల్లడించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకు ప్రభాకర్ రెడ్డి కమిటీ సభ్యుడిగా సేవలు అందించనున్నారు. కమిటీ ఆన్ పబ్లిక్ అండర్ టేకింగ్ అనేది భారత పార్లమెంట్‌లోని మూడు ఆర్థిక స్టాండింగ్ కమిటీలలో ఒకటి. ఇది ప్రభుత్వ రంగ సంస్థల నివేదికలు, ఖాతాలను పరిశీలించే ఉద్దేశ్యంతో ఎంపిక చేయబడిన పార్లమెంటు సభ్యులతో రూపొందించబడుతుంది.

# జీవో నెంబర్ 77ను రద్దు చేయాలి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్ల వరపు అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నెల్లూరు జర్నలిస్ట్ భవన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి జీవో నెంబర్ 77 వలన రాష్ట్రంలో ఉన్న పీజీ విద్యార్థుల పట్ల గుదిబండగా మారింది. ఈ జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు హామీ ఇచ్చారు ఈ హామీని 2024-25 విద్యా సంవత్సరం నుండే అందించాలని, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, విద్యాహక్కు చట్టాన్ని మరియు ప్రభుత్వ నిబంధన వ్యతిరేకంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ పుస్తకాల దందాలీక్ పై విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోకపోవడం అలాంటి విద్యాశాఖ అధికారుల సస్పెండ్ చేయాలని, రూస కేంద్ర నిధులతో ప్రతి నియోజకవర్గంలో మోడల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ వసతి గృహాల ల్లో మౌలిక సదుపాయాల కల్పించి పక్క భవనాలు ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో ఉండే యూనివర్శిటీలలో రాజకీయాలకు తావు లేకుండా అత్యాధునిక సాంకేతిక విద్యను అందించాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో విద్యార్థులను, యువతను భాగస్వామ్యం చేసి టెక్నాలజీ పరంగా, పారిశ్రామిక పరంగా ముందుకు తీసుకుపోవడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఆంధ్ర విద్యార్థి సంఘం విద్యార్థుల పక్షాన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. అదే విధంగా జిల్లా కార్యదర్శి మహంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లో ప్రభుత్వ వసతి గృహాలలో పరిస్థితి మరి దయనియంగా మారిందని, అలాంటి వసతి గృహాలల్లో బిక్కు బుక్కుమంటూ ఉన్నారు అని వెంటనే ప్రభుత్వ వసతిగృహాల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తేజ, సోషల్ మీడియా కన్వీనర్ వినయ్, రాష్ట్ర నాయకులు గోపి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జన్మదిన వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 14వ జయంతి వేడుకలను శుక్రవారం డాక్టర్ ప్రభాకర్ నాయుడు వైద్యశాల నందు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు. షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ.. అఖండ భారతావని సగర్వంగా ఆవిష్కరించుకొను మువ్వన్నెల జాతీయ పతాకం ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవం, జనవరి 26 గణతంత్ర దినోత్సవ రోజున ఊరు వాడవాడలా ఆనంద ఉత్సవాల మధ్య ఎగురు వేసుకొని మువ్వన్నెల జెండా రూపశిల్పి ప్రపంచం గర్వించదగ్గ మన తెలుగు బిడ్డ పింగళి వెంకయ్య అని ఆయన తెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థలు జరుపుకోవడం ఎంతో సంతోషమని తెలిపారు. పింగళి వెంకయ్య కృష్ణా కృష్ణా జిల్లా మచిలీపట్నం వద్ద అప్పట్ల పెనుమర్రు గ్రామంలో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన వ్యక్తి అలాగే 1963న ఆయన స్వర్గస్తులైనారు. మేధస్సుతో భారతదేశానికి అపరిమితమైన సేవలు అందించిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. 2016లో అప్పటి కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేయుచున్నప్పుడు ఆకాశవాణి కేంద్రమునకు పింగళి వెంకయ్య పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని మహిళా మండలి. పి. ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పి.వి. రమణయ్య ధామ మధుసూదన్ రావు, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రసాద్ రావు, విశ్రాంతి ఉప తాసిల్దార్ మొగల్ సిరాజ్బేట్, మాలకొండరెడ్డి, బ్రహ్మయ్య, రమేష్ రెహమాన్, విజయ్, రామచంద్రయ్య, మస్తాన్, పిఆర్వో ఆనంద్, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల పోరాటయోధుడు మందకృష్ణ మాదిగ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మాదిగలను 30 సంవత్సరాలు ఏకతాటిపై నడిపించిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కుతుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ బీసీ సేవా సమితి అధ్యక్షులు కాకి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఏబీఎన్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలు మందకృష్ణ మాది గనాయకత్వంలో మాదిగ వీరులంతా మిలిటెంట్ అలు పెరగని ఉద్యమాల పోరాట ఫలితమే ఈరోజు సుప్రీంకోర్టు తీర్పు నిదర్శనం. ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని నిరూపించిన మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రాణ త్యాగాలు చేసి అమరులైన మాదిగ బిడ్డలకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నాం అన్నారు. మాదిగల్లో ఉండబడేటువంటి 59 ఉపకలాలకు ఈరోజు స్వాతంత్రం వచ్చిందని చెప్పుకోవచ్చు సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలతో విధించిన ధర్మాసనంలో జస్టిస్ చంద్ర చూడ్ నేతృత్వంలో ఈరోజు తీర్పు వెల్లడించడం చాలా సంతోషకరమైన విషయం 30 సంవత్సరాల సుదీర్ఘ ఎంఆర్పిఎస్ ఉద్యమంలో మాదిగ బిడ్డలందరిని ఒక తాటిపై నడిపించిన అభినవ అంబేద్కర్ మంద కృష్ణ మాదిగ కి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం ఒక రకంగా చెప్పాలంటే అణగారిన వర్గాలకు మందకృష్ణ మాదిగ దేవుడు అదేవిధంగా దేశ ప్రధాని అయినటువంటి నరేంద్ర మోడీ మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉన్నాది అదేవిధంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



గతంలో ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేశారు ఇప్పుడు కూడా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారు ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. మాజీ ఉప రాష్ట్ర పతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి వర్యులు జి. కిషన్ రెడ్డికు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బకీరు జాషువా, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బెజవాడ బాల గురవయ్య, లక్కినేని అశోక్ కుమార్, ఆవుల రోశయ్య, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాలను ప్రభుత్వాలు వ్యతిరేకించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని రైతు సంఘం జిల్లా నాయకుడు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో శుక్రవారం నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు పెట్టుబడి సాయం అందించాలన్నారు. 70 శాతం భూములను కౌలు రైతులు సాగు చేస్తున్నందున వారికి కౌలు ధ్రువపత్రాలు ఇవ్వటంతో పాటు రైతు భరోసా పెట్టుబడి సాయం, బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలన్నారు. గతేడాది తక్కువ శాతం వర్షాలు కురిసినందున ప్రజలు, రైతులు తాగు, సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులుపడాల్సి వస్తుందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసి ప్రజల నీటి కష్టాలను తీర్చాలన్నారు. ఏళ్ల తరబడి నుంచి కొనసాగుతున్న పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులను పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల విధానాన్ని తొలగించాలన్నారు. వ్యవసాయాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించాలనే దుర్మార్గపు ఆలోచనను కేంద్ర చేస్తుందన్నారు. ఈనెల 9న దేశ వ్యాప్తంగా రైతుల సంఘాల ఆధ్వర్యంలో క్విట్ వ్యవసాయాన్ని కాపాడాలి, కార్పోరేట్ తరిమేయాలనే నినాదంతో ఆందోళన చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు కోడె రమణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలు అందజేసిన ఆనం అరుణమ్మ



**నెల్లూరు (జడ్పీ), మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సీఈవో చిరంజీవి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు సీనియర్ సహాయకుల నుండి పరిపాలన అధికారులుగా ముగ్గురు సిబ్బందికి పదోన్నతి, జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఇద్దరికి జూనియర్ సహాయకులుగా, ఒకరికి ఆఫీస్ సబార్డినేట్‌గా శుక్రవారం కారుణ్య నియామకపు ఉత్తర్వులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరీ దేవస్థానం నుండి 5 నుండి శ్రావణమాస వేడుకలు



**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఈనెల 5వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు శ్రావణమాస వేడుకలు జరగనున్నాయి. అందుకు సంబంధించిన కరపత్రాలను ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. దేవస్థాన సహాయ కమిషనరు వెంకట సుబ్బయ్య, మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ శ్రావణమాసంలో నాలుగు శుక్రవారాల్లో అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు, నాలుగు మంగళవారాల్లో కాత్యాయని వ్రతాలు నిర్వహిస్తామని, రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఉంటుందని అధికారులు వెల్లడించారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపక సభ్యులు రత్నం జయరామ్, ఈవో జె.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

### ఎస్పీఎఫ్, పీ-మోనోడాన్ బ్రూడ్‌స్టాక్‌ను

# రిజిస్టర్డ్ రొయ్యల హేచరీలకు సరఫరాపై ప్రశ్నించిన ఎంపీ బీద

**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ ద్వారా భారత ప్రభుత్వం ఎస్పీఎఫ్, పీ-మోనోడాన్ బ్రూడ్‌స్టాక్‌ను సరఫరా చేయడానికి ఇద్దరు ఎంప్యానెల్డ్ సప్లయర్‌ల ద్వారా (అమెరికా, మెడగాస్కర్) డిమాండ్ ఉన్న భారతీయ రొయ్యల హేచరీలకు పీ-మోనోడాన్ యొక్క ఎస్పీఎఫ్ బ్రూడ్‌స్టాక్‌ను నిరంతర సరఫరా కోసం అనుమతులు మంజూరు చేశారని శుక్రవారం రాజ్యసభ జీరో అవర్‌లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్ ప్రశ్నించారు. మా రొయ్యల రైతులచే పీ- మోనోడాన్ పోస్ట్-లార్వా యొక్క డిమాండ్ దృష్ట్యా, హేచరీ ఆపరేటర్లు ఈ ఎస్పీఎఫ్ బ్రూడ్‌స్టాక్ సరఫరాదారులను వారి నిర్దిష్ట కొటేషన్, ఎస్పీఎఫ్ బ్రూడ్‌స్టాక్ సరఫరా కోసం నిబంధనలు, షరతుల కోసం సంప్రదించారని, కానీ సంబంధిత సరఫరాదారుల నుంచి ఎలాంటి స్పందన లేదని వైసీపీ ఎంపీ బీద మస్తాన్ రావు అన్నారు. ఈ రెండు సంస్థలు ఎస్పీఎఫ్ బ్రూడ్‌స్టాక్‌ను ఒక్కొక్క సంస్థ ఒక హ్యాచరీకి మాత్రమే సరఫరా చేస్తున్నాయిని, ఆవిధంగా రెండు సంస్థలకు మాత్రమే సరఫరా చేస్తున్నాయిని, ఇటువంటి విధానం ద్వారా పోస్ట్-లార్వా అమ్మకంపై గుత్తాధిపత్యానికి దారి తీస్తుందని, ఇటువంటి పద్ధతిని మత్స్య మంత్రిత్వ శాఖ అనుమతించదని విశ్వసిస్తున్నామని ఎంపీ బీద మస్తాన్ రావు తెలిపారు. ఎంపానెల్డ్ ఓవర్సీస్ ఎస్పీఎఫ్ ప్రొడ్యూసర్ నుండి పేరెంట్ పోస్ట్-లార్వా (పీపీఎల్)ని సేకరించడం ద్వారా ఎస్పీఎఫ్ పెనాయస్ మోనోడాన్ యొక్క బీయంసీ స్థాపనకు భారత ప్రభుత్వం అనుమతించిన సంస్థ ద్వారా గుత్తాధిపత్యం చేస్తున్నాయని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు కేంద్ర ప్రభుత్వానికి తెలిపారు. ఎంప్యానెల్ చేయబడిన రెండు విదేశీ సంస్థలు మా సరఫరా అభ్యర్థనకు ఎటువంటి ప్రతిస్పందన లేనందున, అవసరమైన అన్ని రకాల రిజిస్టర్డ్



హేచరీలకు ఎస్పీఎఫ్ బ్రూడ్‌స్టాక్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని ఎంపీ బీద మస్తాన్ రావు కోరారు. తద్వారా దేశంలో రొయ్యల ఉత్పత్తి పెరుగుదలకు సహాయపడుతుందని బీద మస్తాన్ రావు కేంద్ర మంత్రికి తెలిపారు.

# తల్లిదండ్రుల కమిటీ ఎన్నిక కొరకు నోటిఫికేషన్ విడుదల

**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని 40 పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ఎన్నిక కొరకు ప్రకటన విడుదల చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎస్కే మస్తాన్ వలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో 1 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లి దండ్రుల ఓటర్ల జాబితాను అన్ని పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు గురువారం నాడు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ప్రదర్శించిన ఓటర్ల జాబితాలో లోపాలు ఉంటే ఈనెల 5వ తేదీ 1 గంటలోపు తల్లిదండ్రులు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఫిర్యాదు చేస్తే స్వీకరిస్తారని, తదుపరి పూర్తిస్థాయి ఓటర్ల జాబితా సాయంకాలం 4 గంటలకు ప్రదర్శిస్తారని తెలిపారు. 1 నుంచి 10వ తరగతి వరకు ప్రతి తరగతి నుంచి ముగ్గురు కమిటీ మెంబర్లను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.



ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ నుంచి ఒకరు, బీసీ, ఈబీసీ, మైనార్టీ, నుంచి మరొకరిని కచ్చితంగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి తరగతిలో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు, ఉండే విధంగా మెంబర్ల ఎంపిక విధానం ఉంటుందని తెలిపారు. ఈనెల 8 వ తేదీన ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సభ్యుల ఎన్నిక కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నిక కార్యక్రమం మండలంలోని ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లి లేక తండ్రి లేక సంరక్షకుడు ఎవరో ఒకరు మాత్రమే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులని తెలిపారు. తదుపరి ప్రతి పాఠశాలలో మధ్యాహ్నం 1 గంటకు చైర్మన్ వైస్ చైర్మన్ ఎంపిక జరుగుతుందని వీరిలో సైతం ఒక మహిళ, ఒక పురుషుడు, ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఎంపిక కాబడిన నూతన పాఠశాల కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్‌ల చేత మధ్యాహ్నం 3 గంటలకు ప్రమాణ స్వీకారం చేయించి తొలి సమావేశం నిర్వహించాలని తెలిపారు. అనంతరం సీతారామపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లుతో కలిసి ఓటర్ల జాబితాను పరిశీలించారు.

# వీఎస్‌యులో పింగళి వెంకయ్య జన్మదిన వేడుకలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** భారత స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 148వ జన్మదిన వేడుకలు విక్రమ సింహపురి యూనివర్సిటీలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. పింగళి వెంకయ్య దేశభక్తి ఈతరం యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ రోజులలో పింగళి వెంకయ్య దక్షిణాఫ్రికాలో మహాత్మా గాంధీతో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయని వారి స్నేహభావం స్వాతంత్రోద్యమంలో చురుగ్గా పాల్గొనటానికి తోడ్పడిందని తెలిపారు పింగళి వెంకయ్య బ్రిటిష్ వారి జెండాకు వందనం చేయడం కన్నా మన దేశానికి ఒక జెండా ఉండాలని సంకల్పించారని ఆ సంకల్పమే గాంధీజీ సూచన మేరకు మన జాతీయ జెండా రూపకల్పనకు బాటలు వేసిందని తెలిపారు పింగళి వెంకయ్య మాదిరిగానే ప్రతి ఒక్కరు కూడా ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉండే విధంగా దేశం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. పింగళి వెంకయ్య మన తెలుగు వాడు అవటం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కే విద్యా ప్రభాకర్ డాక్టర్ బివి సుబ్బారెడ్డి అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ జి.సుజయ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఆర్ మధుమతి డాక్టర్ పల్లేటి సుజాత, జిఎస్టి విభాగానికి సంబంధించిన అధికారులు అధ్యాపకులు అధ్యాపకేత్ర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని పింగళి వెంకయ్యకి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 25వేలు విరాళం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకి వర్షిత సీడ్స్ అధినేత కేతా ప్రభాకర్‌రెడ్డి రూ.25వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని విద్యార్థులు మంచి స్థాయికి ఎదగాలని ప్రభుత్వ కళాశాల విద్యార్థులు కార్పొరేటర్ విద్యాసంస్థల్లో విద్యార్థులు కన్నా మంచి మార్కులు సాధించాలని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షుడు పముజుల దశరథ రామయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాల రావడానికి ఎంతో కృషి చేశామని గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యాపకులు, కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నవజీవన్ స్వచ్ఛంద సంస్థను సందర్శించిన డీఎల్‌హెచ్ ఏటీఓ

**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ షేక్. ఖాదర్ వల్లీ పొదలకూరు రోడ్‌లోని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, సూదులు, సిరంజీస్ ద్వారా మారకద్రవ్యాలను తీసుకునే వారికోసం పనిచేసే నవజీవన్ స్వచ్ఛంద సంస్థను శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నవజీవన్ స్వచ్ఛంద సంస్థలో నమోదు చేయబడిన వారి వివరాలు క్షుణ్ణంగా పరిశీలించారు. వారందరికీ మెరుగైన సేవలు అందించి, వారిలో మార్పు తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నవజీవన్ స్వచ్ఛంద సేవా సంస్థలో సేవలు పొందుతున్న వారు ఏవిధమైన సుఖవ్యాధులు, హెచ్ఐవీ బారిన పడకుండా చూడాలని నిర్వాహకులను కోరారు. అదేవిధంగా విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్‌అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ షేక్, ఖాదర్ వల్లీ తెలిపారు.



## ప్రజలకు మరింత చేరువలో బీఎస్ఎన్ఎల్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఈరోజు ఉదయం జనరల్ మేనేజర్ ఎస్ పుగలంది విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో 4జీ సేవలను ప్రారంభించిందని అందుకు అనుగుణంగా ఇప్పటివరకు బీఎస్ఎన్ఎల్ నెట్వర్క్ వాడుతున్న వినియోగదారులు తమ ఉపయోగిస్తున్నటువంటి సిమ్‌లను 4జీ సేవలకు అనుగుణంగా అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా బిఎస్ఎన్ఎల్ మిగతా నెట్వర్క్ లతో పోటీ పడలేక విలువైన వినియోగదారులను పోగొట్టుకుందని ఇప్పుడు తిరిగి మరల బిఎస్ఎన్ఎల్ సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకు మరింత సేవలో చేరువలో తమ సేవలను అందించేందుకు సిద్ధంగా ఉందని, గత కొద్ది రోజులగా మిగతా నెట్వర్క్ లు అన్నీ కూడా తమ నెలవారి రీచార్జిలపై 20 శాతం పెంచడంతో ఒక్కసారిగా విసిగిపోయిన ప్రజలు మరల బీఎస్ఎన్ఎల్‌కు తమ నెట్‌వర్క్ మార్చుకోవడంలో పోటీ పడుతున్నారని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ నంబర్‌ను వాడుతున్న వినియోగదారులకు ఎటువంటి సమస్యలు ఏర్పడిన కూడా 54040 అనే నంబర్‌కు సిమ్ అనే సందేశాన్ని పంపడం ద్వారా వినియోగదారులు సులభంగా 4జీ సేవలను వాడుకునేందుకు వీలుగా ఉంటుందని వివరించారు. ఇప్పటివరకు బిఎస్ఎన్ఎల్ సిమ్ములు వాడుతున్న వినియోదారులు తమ సమీప బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో కానీ లేదా బిఎస్ఎన్ఎల్ ఏజెంట్స్, రిటైలర్ వద్ద 4జీ సిమ్‌లను అప్డేట్ చేసుకునేందుకు సంప్రదించాలని వివరించారు. 4జీ సేవలు కోసం నూతన సిమ్‌లను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు మరింత సమాచారం కొరకు బిఎస్ఎన్ఎల్ ఔట్లెట్లను సంప్రదించాలని కోరారు.

# వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం : ఎమ్మెల్యే కాకర్ల

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం తమ ఐదేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసిందని ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గండిపాలెం జలాశ ఆవరణలో మత్స్యకార సహకార సంఘం ఆధ్వర్యంలో పొన్నుబోయిన చెంచురామయ్య గండిపాలెం జలాశయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం 217 జీవోను రద్దు చేయడంతో మత్స్యకారుల అభినంద సభ నిర్వహించారు మీ సభకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు ఇటీవల తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ సభ్యులు నాయకులు మాదాల రామచంద్రయ్య మృతి చెందడంతో ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం 217 జీవో ఇచ్చి మత్స్యకారుల కుటుంబాల్లో చీకటిని నింపింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరకు తీసుకొని 217 జీవన రద్దు చేసి మత్యకారుల కుటుంబాల్లో వెలుగు నింపారు అన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో జలాశయాలకు నిర్వాహనకు నిధులు కూడా మంజూరు చేయకపోవడం దారుణం అన్నారు ఇటీవల మంత్రి రామానాయుడు కావలి కాలువ పూడిక తీతకు నిధులు మంజూరు చేయాలని కోరగా 15 కోట్లు విడుదల చేసేందుకు అంగీకరించారన్నారు. గత ప్రభుత్వం పంచాయతీ



వ్యవస్థను సర్వనాశనం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో 143 పంచాయతీల్లో 14, 15 ఆర్థిక సంఘం నిధులు 380 కోట్లు మంజూరు కాగా విద్యుత్ బకాయిల పేరుతో 200 కోట్లు దారి మళ్లించారన్నారు. వైద్యశాలలో నిధులను సైతం స్వాహా చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పాఠశాలను రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో సమస్యలను మంత్రులు దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

# కౌలు రైతులకు ప్రభుత్వం రుణాలను మంజూరు చేయాలి




**కావలి, మేజర్‌న్యూస్ :** కౌలు రైతులకు పెట్టుబడి క్రింద ప్రభుత్వం రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు షాన్ వాజ్, రైతు సంఘ జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు రైతు సంఘం ఆధ్వర్యంలో వారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కౌలు రైతుల గుర్తింపు కార్డుల విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యానికి గురి చేస్తున్నాయని మండిపడ్డారు. భూ యజమానులతో సంబంధం లేకుండా గ్రామ సభల ద్వారా గుర్తింపు కార్డులను అందజేయాలన్నారు. గుర్తింపు కార్డులు ఉన్న రైతులందరికీ ప్రభుత్వం రుణ సహాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వం గుర్తింపు కార్డు ఉన్న రైతులకు కూడా ఆర్థిక సహాయం అందించయలేదని తెలిపారు. ఎన్నికల హామీలలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కౌలు రైతులను ఆదుకుంటామని పంట పెట్టుబడికి 20వేల రూపాయలు రుణ సహాయం ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారని వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరారు. అలానే రిజర్వ్ బ్యాంక్ నిబంధనలను ప్రకారం రైతులకు ఎలాంటి షూరిటి లేకుండా 1,60,000 వడ్డీ లేని రుణాలను మంజూరు చేయెచ్చు అని ఉన్నదని కానీ అది ఎక్కడ అమలు కావటం లేదని తెలిపారు. దీంతో కౌలు రైతులు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర రుణాలు తీసుకుని అప్పుల పాలవుతున్నారని అందుకే రాష్ట్రం ప్రభుత్వం అర్బిఐ నిబంధనల ప్రకారం షూరిటి లేని రుణాలు ఇచ్చేలా చూడాలని కోరారు. భూములు ఉన్న వారు ఎవరు కూడా వ్యవసాయం చేయడం లేదని 60శాతం పైగా కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారని, వారిని ప్రభుత్వం భూ యజమానులతో సంబంధం లేకుండా ఆదుకోవాలని కోరారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం గడ్డు పరిస్థితుల్లో ఉందని వ్యవసాయం చేసే రైతులను, కౌలు రైతులను ప్రభుత్వాలు సబ్సిడీ విత్తనాలను, ఎరువులను అందజేసి, మద్దతు ధర ప్రకటించి ఆదుకోవాలని కోరారు. వాతావరణంలో వచ్చే విపత్తుల వలన నష్టపోయిన రైతాంగానికి బీమా సౌకర్యం కల్పించి ఆదుకోవాలని ఉన్న కొందరు రైతులకు ఇంకా బీమా సౌకర్యం అందలేదన్నారు. గత సంవత్సరం వర్షాలు లేక చాలా మంది రైతులు ఇబ్బందులు గురయ్యారన్నారు. గత సంవత్సరం పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని కోరారు. కౌలు రైతులే లేకపోతే వ్యవసాయం చేసే వారే లేరని ప్రభుత్వాలు అన్ని విధాల వారిని ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రైతు సంఘ కార్యదర్శి కె.రాజగోపాల్, సహాయ కార్యదర్శి కె.శివయ్య, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు డి.దర్గాబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై హర్షం

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మాదిగలను ఏకతాటిపై నడిపించిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కుతుందని ఉదయగిరి నియోజకవర్గ మాజీ కన్వీనర్ చేవూరి రవికుమార్ అన్నారు వరికుంటపాడు బస్టాండ్ సెంటర్లో ఎస్సీ వర్గీకరణ చేసిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కాకర సురేష్ మన్యం శ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారుఈ సందర్భంగా చేవూరి రవికుమార్ మాట్లాడుతూ.. ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని నిరూపించిన మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రాణ త్యాగాలు చేసి అమరులైన మాదిగ బిడ్డలకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నాం అన్నారు. మాదిగల్లో ఉండబడేటువంటి 59 ఉపకలాలకు ఈరోజు స్వాతంత్రం వచ్చిందని చెప్పుకోవచ్చు సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలతో విధించిన ధర్మాసనంలో జస్టిస్ చంద్ర చూడ్ నేతృత్వంలో తీర్పు వెల్లడించడం చాలా సంతోషకరమైన విషయం 30 సంవత్సరాల సుదీర్ఘ



ఎంఆర్పిఎస్ ఉద్యమంలో మాదిగ బిడ్డలందరిని ఒక తాటిపై నడిపించిన అభినవ అంబేద్కర్ మంద కృష్ణ మాదిగ కి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం ఒక రకంగా చెప్పాలంటే అణగారిన వర్గాలకు మందకృష్ణ మాదిగ దేవుడు అదేవిధంగా దేశ ప్రధాని అయినటువంటి నరేంద్ర మోడీ మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉన్నాది అదేవిధంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేశారు ఇప్పుడు కూడా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తాతపూడి లాభాను క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు చేవూరు సుకుమారు ఎస్జీవో నూనె ప్రసాద్ గారు మాజీ ఎంపిటీసీ సభ్యులు నందిపాటి ఆరోను స్థానిక సర్పంచ్ కొండేపి దిలీప్ కుమారు ఎమ్మార్పీఎస్ నాయకులు బక్క శీను గొల్లపల్లి ఇశ్రాయేలు పుల్లూరి తేజస్ చేవూరు సునీల్ మరి కొంతమంది ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పోలీసులు, వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు : జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** పోలీసులు, వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని నెల్లూరు ఎస్పి జి. కృష్ణ కాంత్ అన్నారు. శుక్రవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వాహణలో వైద్యులు, పోలీసులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా పి.హెచ్.పి అసోసియేషన్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తుందని పి.హెచ్.పి జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ వివరించారు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు, రొట్టెల పండుగ ఇలాంటి కార్యక్రమాల్లో కూడా తమ సభ్యులు విధులు నిర్వహిస్తున్నారని ఆయన తెలియజేశారు. పీ.హెచ్.పీలు చేస్తున్న సేవలను ఎస్పీ అభినందించారు. అనంతరం ఎస్పీని పి.హెచ్.పి జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి.పి అండ్ పి.హెచ్.పి.డబ్ల్యూ.ఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్ గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, డివిజన్ సెక్రెటరీ నరసాపురం ప్రసాద్ పాల్గొన్నారు.

## కారు, ద్విచక్ర వాహనం ఢీ

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శుక్రవారం సాయంకాలం కావాలని ఉంది ద్విచక్ర వాహనం, కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనం దారునికి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం లింగరాజు అగ్రహారం గ్రామానికి చెందిన సాయికుమార్‌గా గుర్తించారు. ఈ మేరకు 108 అంబులెన్స్‌లో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. గాయపడిన ద్విచక్రవాహం దానికి చికిత్స పొందుతున్నాడు.

## పీర్ల పండుగ మహోత్సవాలు

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని విరువురు గ్రామంలో పీర్ల పండుగ మహోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పీర్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ మహోత్సవం చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు అయితే గత ఉత్సవాలలో వివాదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో సిఆర్పిఎఫ్, స్థానిక పోలీసు బలగాలతో బందోబస్తు నిర్వహించారు.

# రెడ్ క్రాస్ సోసైటీ ఎంఎస్ఆర్ స్పాస్టిక్స్‌లో సేవా కార్యక్రమాలు

**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి లోని యంఎస్ఆర్ స్పాస్టిక్స్ సెంటర్లో శుక్రవారం కాశీ సుబ్రహ్మణ్యం సంధ్య దంపతుల కుమార్తె పూర్ణిమ జన్మదినోత్సవం సందర్భంగా వారి బాల్య స్నేహితుడు, ఎమ్మెస్సార్ స్పాస్టిక్స్ సెంటర్ కమిటీ సభ్యులు, పిఎన్ఆర్ సంస్థ అధినేత పేర్ల సీతారామారావు ప్రోత్సాహంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం మానసిక దివ్యాంగులైన పిల్లలకు సంబందించి తనవంతు ఆర్థిక సహకారం అందించుచున్నట్లు అవసరమైన ఆట వస్తువులు, స్పీచ్, ఫిజియోథెరఫీ, వృత్తివిద్య, ఎర్లీ ఇంటర్వెన్షన్, కంప్యూటర్ మెటీరీయల్ యుపీఎస్ (4 ఎన్ఓఎస్) వెరసి రూ.50వేల రూపాయల విలువ చేసే వస్తువులను ప్రిన్సిపల్ గురునాధరావుకి అందించి, పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని భోజనంగా అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, అడ్వైసర్ దాసరి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. కుమారి పూర్ణిమ దాతృత్వమును అభినందిస్తూ, యంఎస్ఆర్ స్పాస్టిక్స్ సెంటర్‌కు అవసరమైన వస్తువులును, విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులకు పౌష్టిక ఆహారమును అందించవలసినదిగా దాతలను అభ్యర్థిస్తూ వారి సహాయ సహకారములను అందించివలసినదిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఫ్రైడ్ క్లబ్ ఆఫ్ నెల్లూరు అధ్యక్షులు, మధురా స్వీట్స్ అధినేత అనిరుధ్, సభ్యులు ప్రతీన్, మనోజ్, కార్తీక్, రెడ్ క్రాస్ సెక్రెటరీ పి.మస్తానయ్య, కో-కన్వీనర్ బలరామయ్య నాయుడు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బుడ్డి డ్రెయిన్ పై.. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కన్ను

- అర్థరాత్రి వేళ అక్రమ త్రవ్వకాలు, అడ్డుకున్న వారిపై దౌర్జన్యం
- పనులు అడ్డుకున్న రైతులు.. అక్రమ త్రవ్వకాలు పరిశీలించిన డ్రైనేజీ విభాగం అధికారులు
- పోలీస్ కేసు పెట్టాలంటూ అధికారులకు గ్రామస్తులు వినతి
- 80 మీటర్ల మేరకు అక్రమ త్రవ్వకాలు గుర్తించిన అధికారులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రైతులకు ప్రయోజనకరమైన బుడ్డీ డ్రైనేజీ కాలువపై రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల కన్ను పడింది. మట్టి బంగారం అయినా నేపథ్యంలో ఈ వ్యాపారస్తులు లేఔట్లకు ఈ కాలవలో మట్టిని త్రవ్వకాలు చేసి యదేచ్ఛగా రవాణా చేస్తూ ఉన్నారు. వాస్తవానికి డ్రైనేజీ కాలువలో ఎటువంటి మట్టి త్రవ్వకాలు చేయకూడదు. రెండు రోజులుగా ఇక్కడ అక్రమ త్రవ్వకాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అడ్డుకున్న గ్రామస్తులపై అర్ధరాత్రి వేళ దాడికి పూనుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూపాంతరం చెందిన డ్రైనేజీ కాలువలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు దిగి లోతుల్లో మట్టి త్రవ్లకాలు చేశారు. ఈ సంఘటన బ్రహ్మదేవం గ్రామపంచాయతీ రంగాచార్యుల కండ్రిగవద్ద జరిగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామస్తులు డ్రైనేజీ కాలవ ప్రాంతం వద్ద నిరశన వ్యక్తం చేశారు. దీంతో ఇక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. అధికార పార్టీ నాయకులు దాసరి శ్రీనివాసులు, షేక్ అలి ముత్తు, శివ, రమేష్, అంకయ్య, మరి కొంత మంది కాలువ వద్దకు చేరుకున్నారు. మట్టి మాఫియా చేసిన మట్టి త్రవ్వకాలను మీడియాకు చూపెట్టారు.

### డ్రైనేజీ ఏఈ శేషారెడ్డికి రైతులు వినతి

రాష్ట్ర ప్రభుత్వ జల వనరుల శాఖ పరిధిలో ఉన్నటువంటి డ్రైనేజీ విభాగంకు సంబంధించిన అసిస్టెంట్ శేషారెడ్డి తన సిబ్బందితో కలిసి అక్కడకు చేరుకున్నారు. రైతుల ఫిర్యాదు మేరకు అక్రమ త్రవ్వకాలపై ఆయన పరిశీలించారు. సుమారు 80 మీటర్ల మేరకు మట్టి త్రవ్వకాలు జరిగినట్టు గుర్తించారు. డ్రైనేజీ కాలువలో రాష్ట్ర ప్రభుత్వం మట్టి త్రవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వదని ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ ఇంజనీరు అన్నారు. రాత్రివేళ యంత్రాలతో త్రవ్వకాలు జరిపినట్లు రైతులు అసిస్టెంట్ ఇంజనీర్‌కు చెప్పడం జరిగింది. దీంతో రైతులు గ్రామస్తులు సంయుక్తంగా మట్టి మాఫియాపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని ఏఈ హామీ ఇచ్చారు. అదేవిధంగా పోలీస్ కేసు కూడా పెడతామన్నారు.

# అమ్మవారి ప్రతిష్టను పెంపొందించేందుకు తగ్గుతున్నాం



- 18న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన జనరల్ బాడీ సమావేశం
- ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నేత, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం గౌరవాధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్

**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** దాదాపు 130 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన ప్రతిష్ట దెబ్బతినకుండా ఆలయానికి సంబంధించిన వ్యవహారంలో తామే తగ్గుతున్నట్లు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నేత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం గౌరవాధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని నవాబ్ పేట్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లెక్కలకు సంబంధించి ఈనెల 18న ఉదయం 10 గంటలకు దేవస్థానంలో సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. 2018లో ఆలయ నిర్మాణానికి సంబంధించి సుమారు 4000 మంది సభ్యులు, మరో 500 మంది దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేశారని ఆలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించుకున్నామన్నారు. తాము నిరంతరం సేవే లక్ష్యంగా పనిచేసే అమ్మవారి ప్రతిష్టను రాష్ట్రవ్యాప్తంగా పెంపొందించామన్నారు. అమ్మవారికి వచ్చిన విరాళాలకు సంబంధించి ప్రతి రూపాయికి తాము లెక్క చెబుతామన్నారు. ఆలయ ప్రతిష్టను కాపాడుకోవాలని లక్ష్యంతోనే తాము తగ్గుతున్నట్లు ప్రకటించారు. జనరల్ బాడీని ఏర్పాటు చేసి అకౌంట్స్ మొత్తం అప్పగిస్తామని ఆయన ప్రకటించారు. గురువారం సాయంత్రం దేవస్థానంలో జరిగిన సంఘటనలు దురదృష్టకరమన్నారు. దీనికి అమ్మవారికి తాము క్షమాపణలు తెలియజేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు శ్రీరామ్ సురేష్ మాట్లాడుతూ.. 2017 నుంచి ఇప్పటివరకు శ్రీవాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు తన శక్తి వంచన లేకుండా ఒక సేవకుడిగా పని చేశానన్నారు. 18న జనరల్ బాడీని ఏర్పాటు చేసి సీనియర్లు ఆడిటర్ల సమక్షంలో అకౌంట్స్ ను అప్పగిస్తామన్నారు. అమ్మవారి ఆలయ ప్రతిస్తే తమకు ముఖ్యమన్నారు ఈ కార్యక్రమంలో సోమిశెట్టి రమేష్, ఓమ్మిన మురళి, జ్యోతి ప్రసాద్, కళ్యాణి, మేడా కామేశ్వరరావు, పేర్ల జనార్దన్ రావు, ఆర్వేటి పనింద్ర, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

### నెల్లూరు రూరల్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఘట్టమనేని శ్రీనివాసరావు



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నెల్లూరు రూరల్ నూతన డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు హెచ్చరించారు. శుక్రవారం తిరుపతి నుండి బదిలీపై వచ్చిన ఆయన రూరల్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఘట్టమనేని శ్రీనివాసరావు గతంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిఐగా, కృష్ణపట్నం పోర్టు సిఐగా పని చేశారు. నూతనంగా డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావుకు పలువురు సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# 4న కళాంజలి సంగీత సంబరాల విభావరి

**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** ఈనెల 4న కళాంజలి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సమస్త 37వ సంగీత సంబరాల విభావరి నిర్వహిస్తున్నట్లు కళాంజలి ఆర్కెస్ట్రా నిర్వాహకులు అనంత్ శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు నగరంలోని పుర మందిరంలో నాలుగో తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జూనియర్ సీనియర్ విభాగాల్లో పాటల పోటీలు జరుగుతాయన్నారు. అన్నమయ్య సంగీత కీర్తనతో పాటు సినీ గీతాలు పాడవచ్చునని సాయంత్రం 6 గంటలకు స్వర ఝురి కళాంజలి అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కళాకారులు, గాయని, గాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# శాకాంబరి అలంకరణలో శ్రీ కన్యకా పరమేశ్వరి



**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేటలో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఆషాడ మాసం చివరి శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శాకంబరీ అలంకారంలో భక్తులు దర్శనమిచ్చారు. నెల్లూరు నగర వాసవి క్లబ్ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు అనేక రకాల కూరగాయలతో దేవస్థానం నందు అలంకరించగా భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# టెన్త్, ఇంటర్ ప్రవేశాలపై ఓరియంటేషన్ ప్రోగ్రాం



**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** 2024-2025 విద్యా సంవత్సరానికి టెన్త్ ఇంటర్మీడియట్లో ప్రవేశాలకు సంబంధించి ఎన్రోల్మెంట్ డ్రైవ్ ఓపెన్ స్కూల్ సమన్వయకర్తలకు ఉప విద్యాశాఖ అధికారులకు మండల విద్యాశాఖ అధికారులకు ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం నెల్లూరు నగరం దర్గామిట్ట జడ్పీ హైస్కూల్ నందు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఓపెన్ స్కూల్ జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

**CHANGE OF NAME**

I, SHARMILA KUMARI JAIN (Old Name) Bearing Passport No. J8359312 resident of D.No. 13-368, 4th Floor, Padmavath Nivas, Kakarla Vari Street, Nellore, SPSR Nellore Dt. (A.P) do hereby change my name as **SHARMEELA JAIN W/o DINESH KUMAR JAIN** (New Name)

**CHANGE OF NAME**

I, PULIMI RENUKA DEVI D/o PULIMI KOTESWARA RAO (Old Name) Bearing Passport No. G7840013 resident of D.No. 27-4-355-4, Ramji Nagar, 5th Street. Childrenspark Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **SAGILALA RENUKA DEVI W/o SAGILALA BALASUBRAMANYAM**(New Name)

**CHANGE OF NAME**

I, VENKATARATHNAM S/o DEVINENI NARSAPA NAIDU resident of ELEMENTRY SCHOOL STREET, YADAV VEEDHI, PODALAKURU, Nellore, SPSR Nellore Dt. (A.P) do hereby change my name as **DEVINENI VENKATARATHNAM NAIDU S/o DEVINENI NARSAPA NAIDU** (New Name).